సాయిస్ఫూర్తి, ఎస్ఆర్ మధ్య కుదిరిన ఒప్పందం

ఒప్పంద పత్రాలు చూపుతున్న కళాశాల యాజమాన్యం, ప్రతినిధులు

సత్తుపల్లిటౌన్, ఫిబ్రవరి 25: స్థానిక సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల, వరంగల్ హనుమకొండలోని ఎస్.ఆర్.యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం(ఎంఓయూ) కుదిరినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పూటుకూరి శేషారత్నకుమారి తెలిపారు. ఎస్.ఆర్. విశ్వవిద్యాలయం నుంచి వచ్చిన డాక్టర్ పీ.ప్రవీణ్‌కుమార్, డాక్టర్ షేక్ మహమ్మద్ యూనివర్సిటీ ప్రతినిదుల మధ్య అవగాహన ఒప్పంద పత్రాలు సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల కాన్ఫరెన్స్ హాల్‌లో మార్చుకున్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు, సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద వర్చువల్‌గా మాట్లాడుతూ ఎంఓయూ వల్ల ఇరు కళాశాలలకు ఉపయోగంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పూటుకూరి శేషారత్నకుమారి, సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ షేక్ యాకుబ్, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ పాముల శేఖర్‌బాబు, సీ.ఎస్.ఎం విభాగాధిపతి డాక్టర్ తోటకూర వీరన్న, అడబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బీసీ కాలనీలో క్రీడా పోటీలు

కారేపల్లి ఫిబ్రవరి 25: మండల కేంద్రంలోని బీసీ కాలనీలో మంగళవారం కాలనీ యూత్ ఆధ్వర్యంలో శివరాత్రిని పురస్కరించుకుని క్రీడా పోటీలను ఏర్పాటు చేశారు. కబడ్డీ, క్రికెట్ పోటీల్లో ఆ కాలనీకి చెందిన యువకులు ఉత్సాహంగా పాల్గొని ప్రథమ, ద్వితీయ స్థానాలను గెలుచుకున్నారు. కార్యక్రమంలో జాన్ వెస్లీ, శ్రీను, తెలకలపల్లి శ్రీను, అక్కుల చందు, దానబోయిన శివ, పెద్దమ్మ వెంకటేష్, కుమ్మరి నవీన్, నాగరాజు, జంగా వెంకన్న, రావుల వెంకటేష్, బీసీ కాలనీ యువకులు పాల్గొన్నారు.

సింగరేణి శైలోబంకర్ బాధితుల ధర్నా

ఆందోళన కారులతో మాట్లాడుతున్న ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి

సత్తుపల్లిటౌన్, ఫిబ్రవరి 25: మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్‌కాలనీకి సమీపాన సింగరేణి సంస్థ నిర్మించిన ట్రైన్ లోడింగ్ పాయింట్(శైలోబంకర్) విడుదల చేసే కాలుష్యానికి వ్యతిరేకంగా 15 రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఖమ్మం పార్లమెంట సభ్యుడు రామసహాయం రఘురాంరెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు సందర్శించారు. అంబేద్కర్‌నగర్‌కాలనీవాసులు అందించిన వినతులు స్వీకరించిన అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. కాలుష్య తీవ్రతను మంత్రులతో చర్చించి కాలనీ ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మారోజు శ్రీను, పాలకుర్తి నాగేశ్వరరావు, మారోజు నాగేశ్వరరావు, పాలకుర్తి రాజు, పాలకుర్తి ప్రభుదాస్, పాలకుర్తి ప్రభాకర్, కొండ నాగరత్నం, వాడవల్లి నాగమని, వాడవల్లి అరుణ, రామాల నాగమణి, ఎస్.కే.జాన్‌బీ, చల్లా ఏసమ్మ, కమలమ్మ, పాలకుర్తి ప్రవీణ్, తాళ్ల నాగేంద్ర, బర్రె గడ నరేంద్ర పాల్గొన్నారు.

సీపీఐ పక్షాన నిలిచేందుకు శ్రేణులు సిద్ధమవ్వండి

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్

బోనకల్లు, ఫిబ్రవరి 25: స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ పక్షాన నిలిచేందుకు శ్రేణులు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. మంగళవారం జరిగిన సీపీఐ మండల సమితి సమావేశానికి సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు జక్కుల జితేందర్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. సీపీఐతో పాటు, ప్రజాసంఘాలు రైతు, వ్యవసాయ కార్మిక, ఏఐటీయూసీ, యువజన, విద్యార్థి, మహిళ సంఘాల శాఖ, మండల, జిల్లా మహాసభలను నిర్వహించాలన్నారు. తోట రామాంజనేయులు, యంగల ఆనందరావు, తూము రోషన్ కుమార్, యంగల ఆనందరావు, తూము రోషన్‌కుమార్, ఆకెన పవన్, మాతంగి శ్రీనివాసరావు, మడుపల్లి వెంకటేశ్వర్లు, తోటపల్లి ఆనందరావు, మరీదు ఈశ్వరమ్మ, తోటపల్లి సునీత పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికీ తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **చల్లా రమణ** W/o.వెంకటేశ్వర్లు, **వయస్సు:** 46సం॥లు,**వృత్తి:** గృహిణి, నివాసం: ఇ.నెం:3-94, చెన్నూరు గ్రామం, కల్లూరు మండలం,ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నాక్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, రిజిస్ట్రారు జిల్లా పరిషత్ ఖమ్మం, కల్లూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు పరిధిలోని కల్లూరు మండలం, చెన్నూరు గ్రామపంచాయితి, చెన్నూరు రెవిన్యూ గ్రామంలోని 3-94 (Assessment No. 581) నెంబరు గల ఇంటికి సంబంధించి ప్రక్కన వున్న దిస్తీర్ణము :318-00 చ॥గ॥లకు సమానమగు 265-84 చ॥మీ॥ **డాక్యుమెంట్ నెం:** 2117/2024, భూమి నివేశన స్థలమునకు హద్దులు:**తూర్పు:** గ్రామపంచాయితీ రోడ్డు, **పడమర:** నారుమళ్ళ వెంకటేశ్వర్లు గారి ఇల్లు, **ఉత్తరము:**నడక దారి, **దక్షిణము** : పెనుగొండ వెంకటస్వామి గారి స్థలము.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

'శ్రీచైతన్య విస్తా'లో 'ఎడ్యుఫెస్ట్'

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 25: ఖమ్మంలోని శ్రీచైతన్య విస్తా పాఠశాలలో మంగళవారం ఎడ్యుఫెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు చేసిన ప్రదర్శనలను తిలకించేందుకు, ఫుడ్‌ఫెస్ట్‌లో పాల్గొనేందుకు తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ.. అంతర్జాతీయస్థాయిలో విద్యనందించే ఏకైక పాఠశాల తమదేనని పేర్కొన్నారు. డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఈ 20 ఇథనాల్ తో కల్తీ పెట్రోల్ కు చెక్

ప్రతి పెట్రోల్ బంక్‌లో మౌలిక వసతులు తప్పనిసరి
జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి చందన్‌కుమార్

మాట్లాడుతున్న డీఎస్‌వో చందన్‌కుమార్

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 25: మార్కెట్లోకి ఈ20 ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ రాకతో నీటి కల్తీలకు తావులేదని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని ఎదులాపురం నందు జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ భవనంలో ఈ20 ఇథనాల్ పెట్రోల్‌పై డీలర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. తొలుత ఈ 20 ఇథనాల్ పెట్రోల్‌లో నీటి నిల్వలు కలిస్తే జరిగే విధానంపై క్షేత్రస్థాయిలో అసోసియేషన్ ప్రతినిధులు ఐదు లీటర్ల క్యాన్ విధానాన్ని ప్రదర్శించారు. అనంతరం డీఎస్‌వో మాట్లాడుతూ.. కొద్ది సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్ కలిసిన ఆయిల్‌ను పెట్రోల్ బంకులకు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. తద్వారా పర్యావరణాన్ని కాపాడడంతో పాటు, ఇతర దేశాలపై పెట్రోల్‌పై ఆదారపడే విధానం కొంతమేర తగ్గుతుందన్నారు. భవిష్యత్‌లో పెట్రోల్‌లో మరింత పర్సేంటేజి ఇథనాల్ కలిసే అవకాశం ఉందన్నారు. ఇథనాల్ మిక్స్ కావడం వలన నీరు కలిసే అవకాశం ఉండదన్నారు. వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్‌ను సరఫరా చేసేందుకు సైతం అవకాశం ఉంటుందన్నారు. ప్రతి బంక్‌లో వసతులు కల్పించాలని డీలర్లకు సూచించారు. కార్యక్రమంలో ఈశ్వర ప్రగడ హరి నాథ్, సురేష్, కిశోర్, కూరపాటి మంజూల, శ్రీనివాస్, రవికుమార్, ఉదయ్‌ప్రతాప్, యం గోపాల్‌రావు, నాగబత్తిని రవి, వీ శ్రీనివాస్, నగేష్, విప్లవ్‌కుమార్, రామ్మూర్తి, దిలీప్‌రెడ్డి, దోరెపల్లి రవికుమార్, పవన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి మహా శివరాత్రి జాతర

కారేపల్లి : కోటిలింగాల ఆలయంలోని శివలింగం

వైరాటౌన్ : స్నానాల లక్ష్మీపురం జాతర వెళ్ళే రోడ్డును పరిశీలిస్తున్న వైరా ఎమ్మెల్యే

కారేపల్లి, ఫిబ్రవరి 25: మహాశివరాత్రిని పురస్కరించుకొని మండల పరిధిలోని పోలంపల్లి పంచాయతీలోని కోటిలింగాల జాతర బుధవారం నుంచి మూడు రోజుల పాటు కొనసాగనున్నట్లు ఆలయ నిర్వాహకులు మంగళవారం తెలిపారు. గేటుకారేపల్లి శివాలయంలో వైభవంగా స్వామివారి కళ్యాణం

గేట్‌కారేపల్లి బుగ్గవాగు సమీపంలోని శ్రీఉమాసమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో మూడు రోజుల పాటు స్వామివారి కళ్యాణ ఉత్సవాలు జరిపేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

వల్లాపురం జాతరకు పటిష్ట బందోబస్తు

ముదిగొండ, ఫిబ్రవరి 25: శివరాత్రిని పురస్కరించుకుని మండల పరిధిలోని వల్లాపురం మల్లికార్జున స్వామి ఆలయం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని సీఐ మురళీ తెలిపారు.

స్నానాల లక్ష్మీపురం జాతరకు వచ్చే భక్తులకు ఖమ్మం పోలీస్ కమిషనరేట్ సూచనలు

వైరాటౌన్, ఫిబ్రవరి 25: మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని స్నానాల లక్ష్మీపురంలో జరిగే జాతరకు వాహనాల పార్కింగ్‌కు సంబంధించి పోలీసులు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. వైరా పట్టణం వైపు నుంచి వచ్చే వాహనాలు సాయిబాబా ఆలయం ప్రక్క నుంచి కుడివైపుగా గండగలపాడు గ్రామం మీదుగా స్నానాల లక్ష్మీపురలో ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలంలో వాహనాలు పార్కింగ్ చేయవలెను. ముసలిమడుగు గ్రామం వైపు నుంచి వచ్చే వాహనాలు స్నానాల లక్ష్మీపురం ముసలిమడుగు క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ 1లో పార్కింగ్. నెమలి వైపు నుంచి వచ్చే వాహనాలు కెజి సిరిపురం మీదుగా లక్ష్మీపురం వచ్చి వాహనాలకు కేటాయించిన స్థలంలో పార్కింగ్.

ట్రాఫిక్‌కు అంతరాయం, అత్యవసర పరిస్థితి కలిగితే వెంటనే పోలీస్ కంట్రోల్ రూం 8712659149, ఎస్‌హెచ్‌వో వైరా 8712659148, సిఐ వైరా 8712659147 సమాచారం అందించాలని వైరా పోలీసులు తెలిపారు.

రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే

వైరాటౌన్, ఫిబ్రవరి 25: మహాశివరాత్రి సందర్భంగా శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థానం నందు జరిగే జాతరకు వైభవంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. వైరా సాయిబాబా ఆలయం ప్రక్క నుంచి స్నానాల లక్ష్మీపురం వైపు ఏర్పాటు చేసిన రోడ్డును ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ పరిశీలించి ఇరువైపులా రోడ్డు సైడ్ వైన్డింగ్ చేసి దుబ్బ లేవకుండా ఎప్పటికప్పుడు క్యూరింగ్ చేయాలని అధికారులకు తెలిపారు.

ఉన్నత ప్రమాణాలతో విద్యాబోధన సాగాలి
'వికాస్' వార్షికోత్సవంలో ఎమ్మెల్సీ తాతా మధు

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్సీ తాతా మధు

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 25: మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యావిధానంలో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ బోధించాలని ఎమ్మెల్సీ తాతా మధు సూచించారు. ఖమ్మంలోని వికాస్ పాఠశాలలో మంగళవారం జరిగిన 5వ వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆయన ప్రసంగించారు. విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని కోరారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఫెమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కాంతారావు, కేఎంసీ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, కరస్పాండెంట్ లావణ్య పాల్గొన్నారు.

'విద్యార్థులు భావి భారత పౌరులుగా ఎదగాలి'


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కార్పొరేటర్లు

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 25: విద్యార్థులు బాగా చదువుకొని భావి భారత పౌరులుగా ఎదగాలని కేఎంసీ కార్పొరేటర్లు మురళీ, మనోహర్, మక్బూల్ ఆకాంక్షించారు. ఖమ్మంలోని నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో మంగళవారం నిర్వహించిన లిటిల్ ఇండియన్స్ స్కూల్ 23వ వార్షికోత్సవ వేడుకలకు వారు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ జ్యోత్నశంకర్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కాంతారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బడుల బాగుకోసం నర్సిరెడ్డిని గెలిపించండి

విలేకరుల సమావేశంలో యూటీఎఫ్ స్టేట్ సెక్రెటరీ చావా రవి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చావా రవి

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 25: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరరం పాటుపడుతున్న ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చావా రవి విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ సాయిప్రభాత్‌నగర్‌లోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఏవీ నాగేశ్వరరావుతో కలిసి మాట్లాడారు.

వైరాటౌన్, ఫిబ్రవరి 25: ఈ నెల27న జరుగనున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి కోరారు. మంగళవారం ఉపాధ్యాయ సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

పదవీ విరమణ పొందిన ఉద్యోగికి సన్మానం

సత్తుపల్లిటౌన్, ఫిబ్రవరి 25: మండలంలోని కిష్టారం ఓసీ సైట్ ఆఫీస్‌లో హెడ్‌ఓవర్‌మెన్‌గా పనిచేస్తూ ఈ నెల 28న పదవీ విరమణ పొందుతున్న కే.వీ.ఎస్.ఫణిప్రభాత్‌ను మంగళవారం కిష్టారం పీవో ఎం.వీ.నరసింహారావు ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో రామకృష్ణ, వీరప్రసాద్, బాబు, కిశోర్, బాలాజీ, విజయసందీప్, ఉద్యోగులు పాల్గొన్నారు.

శ్రీపాల్‌రెడ్డితోనే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం

పెనుబల్లి, ఫిబ్రవరి 25: ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల పీఆర్‌టీయూటీఎస్ అధికార అభ్యర్థి 23 సంఘాల బలపరిచిన పింగలి శ్రీపాల్‌రెడ్డి గెలుపు ద్వారా మాత్రమే ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలు పరిష్కారమవుతాయని పీఆర్‌టీయూ రాష్ట్ర నాయకుడు చిత్తలూరి ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం వీ.ఎం.బంజరలోని విశ్రాంత ఉపాధ్యాయులు వేముల వెంకటేశం గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సురేష్, మహేష్, అబ్రహం, మల్లయ్య, సత్యనారాయణ, టీ.వీ.రామారావు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 25: తెలంగాణ మోడల్ స్కూల్లో 6 నుంచి 10 తరగతుల వరకు జరిగే ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఈవో సోమశేఖరశర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 10 వరకు ప్రభుత్వం గడువు పొడిగించినట్లు చెప్పారు. ఓసీ విద్యార్థులు రూ.200, ఇతర అభ్యర్థులు రూ.125 ఫీజుతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

'న్యూవిజన్'లో 'టెన్త్' ఫేర్‌వెల్ డే వేడుకలు

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 25: నగరంలోని న్యూవిజన్ పాఠశాలలో టెన్త్ విద్యార్థుల ఫేర్‌వెల్ డే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ చుంచు గోపాలకృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. విద్యను అభ్యసించే ప్రయాణంలో 10వ తరగతి మైలురాయి అని అన్నారు. దీనిని దాటే సమయంలో ఒత్తిడికి గురికాకుండా ప్రణాళికతో చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. ప్రతి సంవత్సరం ఉత్తమ గ్రేడ్ పాయింట్లతో తెలంగాణ రాష్ట్రంలోనే బెస్ట్ స్కూల్‌గా న్యూవిజన్ నిలిచిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ కార్తీక్, డైరెక్టర్ గొపీచంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆటో పల్టీ.. ముగ్గురికి గాయాలు

కూసుమంచి, ఫిబ్రవరి 25: వెనుక నుంచి వస్తున్న కారు ఢీకొట్టడంతో ఆటో పల్టీ కొట్టిన ఘటన కూసుమంచి మండలం నాయకన్‌గూడెంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నాయకన్‌గూడెం నుంచి కూలీలతో మోతె వైపుకు వెళ్తున్న ఆటోను వెనుక నుంచి వచ్చిన కారు ఢీ కొట్టడంతో ఆటో పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా 10 మందికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను వైద్యశాలకు తరలించారు. ప్రమాదం జరిగిన విషయాన్ని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి దయాకర్ రెడ్డి తెలుసుకొని గాయపడిని వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం

వైరాటౌన్, ఫిబ్రవరి 25: వైరా మున్సిపాలిటీలోని 5వ వార్డులో నివాసం ఉంటున్న సీనియర్ సిటిజన్ మిట్టపల్లి కుమారస్వామి అనారోగ్యంతో మృతి చెందారు. అతని నేత్రాలను దానం చేసేందుకు అతని భార్య వరలక్ష్మి కుమారుడు సుదర్శన్‌కుమార్ ముందుకు వచ్చారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఖమ్మం నేత్రనిధి వారు నేత్రాలను సేకరించారు. నేత్రదానానికి సహకరించిన కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు.

విద్యార్థులకు పోషకాహారం అందించాలి

మాట్లాడుతున్న పీడీ కమలప్రియ

ముదిగొండ, ఫిబ్రవరి 25: విద్యార్థులకు అధిక పోషకాలు కలిగిన ఆహారం అందించాలని ఐసీడీఎస్ పీడీ కమలప్రియ అన్నారు. మండల కేంద్రంలోని హైస్కూల్‌లో మంగళవారం విద్యార్థులకు పోషకాహారం, బాలలపై జరుగుతున్న నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మంచి ఆహారం తీసుకుంటే వ్యాదులకు దూరంగా ఉంటామని, బాల్య వివాహాలు నిరోదించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమాజంలో ప్రస్తుతం చిన్నారులపైనే అనేక అఘాయిత్యాలు జరుగుతున్నాయనీ, వీటి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని, అనేక సైబర్ మోసాలు సెల్‌ఫోన్ ఆధారంగానే జరుగుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శాంత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు టాలెంట్ టెస్టు

విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈవో

వేంసూరు, ఫిబ్రవరి 25: మండలంలోని అడసర్లపాడు స్కూల్ కాంప్లెక్స్ పాఠశాల పరిధిలో ఉన్న 13 పాఠశాలల విద్యార్థులకు మంగళవారం టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ టాలెంట్‌టెస్టులో బీరవల్లి ప్రాథమికోన్నత పాఠశాల, పీఎస్‌హెచ్‌డబ్ల్యూ పాఠశాలలు గెలుపొందగా, రెండవ స్థానాన్ని బీరవల్లి ఎంపీపీఎస్, మూడో స్థానాన్ని కేజీబీవీ యూపీఎస్ విద్యార్థులు గెలుపొందారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, సెక్రెటరీ మహేశ్వరరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వివేకానంద విద్యాలయంలో సైన్స్ ఎక్స్‌పో

సైన్స్ ఎక్స్‌పోను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

వేంసూరు, ఫిబ్రవరి 25: మండలంలోని మొద్దులగూడెంలోని శ్రీవివేకానంద విద్యాలయంలో మంగళవారం సైన్స్ ఎక్స్‌పో నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టులు తయారు చేసి ప్రదర్శించారు. విద్యాలయ వ్యవస్థాపకులు నాగేందర్‌రెడ్డి విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలించి పనిచేసే విధానాన్ని అడిగి తెలుసుకొని అభినందించారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మిర్చి బోర్డు ఏర్పాటుకు చొరవ తీసుకోవాలి
వైరా ఎమ్మెల్యేకి అఖిలపక్ష రైతు సంఘాల ప్రతినిధుల వినతి

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వైరాటౌన్, ఫిబ్రవరి 25: ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చొరవ తీసుకోవాలని కోరుతూ అఖిలపక్ష రైతు సంఘాల ప్రతినిధులు మంగళవారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. మిర్చి పంటకు క్వింటాకు రూ.25వేలు మద్దతు ధర నిర్ణయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాఫెడ్, మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని, ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. బొంతు రాంబాబు, చింతనిప్పు చలపతిరావు, శీలం వెంకటకనర్సిరెడ్డి, షేక్ ఖాసిం, గిరి, గారపాటి అశోక్, తోట నాగేశ్వరరావు, సంక్రాంతి పురుషోత్తం, వడ్లమూడి మధు, యనమ్ది రామకృష్ణ, బానోతు నర్సింహారావు, చెరుకుమల్లి నాగేశ్వరరావు, పమ్మి అశోక్, వీరయ్యచౌదరి పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈవో

వేంసూరు, ఫిబ్రవరి 25: విద్యార్థులను ప్రభుత్వం ప్రోత్సహిస్తూ స్వీయరక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు కరాటే నేర్పిస్తున్నట్లు ఎంఈవో చలంచర్ల వెంకటేశ్వరరావు తెలిపారు. మండల పరిధిలోని చౌడవరం ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థినులు కావ్యశ్రీ, జ్యోత్స్నప్రియ మంగళవారం కొత్తగూడెంలో నిర్వహించిన కరాటేలో గోల్డ్, సిల్వర్ మెడల్ సాధించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు మెడల్స్ గెలుపొందడం పట్ల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీవో

తిరుమలాయపాలెం, పిబ్రవరి 25: మండల పరిధిలోని దమ్మాయిగూడెం గ్రామంలోని బస్టాండ్ సెంటర్లో మంగళవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీడీవో షేక్ శిలార్ సాహెబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో ప్రయాణికుల దాహర్తిని తీర్చేందుకు అన్ని గ్రామాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీ